క్లుప్తంగా

నాగార్జున యాదవ్‌కు సత్కారం



పిడుగురాళ్ల : ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగార్జున యాదవ్‌ను ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ చింతా వెంకట రామారావు సత్కరించారు. ఏపీఈడబ్ల్యూఐడీసీ కార్యాలయంల శుక్రవారం నాగార్జున యాదవ్‌ను మర్యాద పూర్వకంగా డైరెక్టర్ చింతా వెంకట రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మార్కెట్ యార్డు డైరెక్టర్ చీదెళ్ల కృష్ణ, పార్టీ నాయకులు జూలకంటి శ్రీనివాసరావు, కోటా బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

విజయపురిసౌత్: మాచర్ల మండలం చింతల తండా గ్రామానికి చెందిన రమావత్ లాకీ బాయి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం లాకీబాయి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి, బూడిద సైదులు, గ్రామ సర్పంచ్ కేతావత్ శ్రీనునాయక్ , ఎంపీటీసీ సీతానాయక్, బాలునాయక్, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ప్రారంభం

పిడుగురాళ్ల: పట్టణంలోని రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆదివారం ప్రారంభించనున్నట్లు రైల్వే డీఆర్ఎం కార్యాలయం సిబ్బంది వెంకటరెడ్డి శనివారం తెలిపారు. అమృత్ భారత్ కార్యాక్రమంలో భాగంగా పిడుగురాళ్ల రైల్వే స్టేసన్ అభివృద్ధి కోసం 19.3 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ పనులను ప్రారంభించేందుకు ముఖ్యఅతిథులుగా నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు, గురజాల శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి హాజరు కానున్నారని తెలియజేశారు. శిలాఫలకాన్ని ఉదయం 9 గంటలకు ఆవిష్కరించనున్నట్లు రైల్వే సిబ్బంది వెంకటరెడ్డి తెలిపారు.

శిరిగిరిపాడులో మహా అన్నదానం



వెల్దుర్తి: మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. వర్షాలు సరిగా పడకపోవడంతో వర్షాల కోసం శిరిగిరిపాడు గ్రామస్తులు వారం రోజుల పాటు ఏకోనాం భజనా కార్యక్రమాన్ని నిర్వహించి వరుణ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా శిరిగిరిపాడు ఆంజనేయ స్వామి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం ఆనవాయితీగా వస్తోందన్నారు. 30 మంది వేద పండితులతో వరుణ యాగం నిర్వహించారు.

13 మంది పై కేసు నమోదు

వెల్దుర్తి: మండలంలోని బోదిలవీడు గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో 13 మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వి శ్రీహరి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోదిలవీడు గ్రామంలో నంబూరి కృష్ణమూర్తి, మామిళ్ళపల్లి కోటయ్యల కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో మామిళ్ళపల్లి కోటయ్య, నంబూరి లక్ష్మమ్మలు గాయపడ్డారు. నంబూరి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు మామిళ్ళపల్లి కోటయ్యతో పాటు మరో ఆరుగురి పై కేసు నమోదు చేశామన్నారు. మామిళ్ళ కోటయ్య ఫిర్యాదు మేరకు నంబూరి కృష్ణమూర్తితో పాటు మరో ఐదుగురి పై కేసు నమోదు చేశామన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

సాగర్ జలాలతో చెరువులు నిండుగా..

శావల్యాపురం: సాగర్ జలాలతో మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపినట్లు ఎన్నెస్పీ ఏఈ పోట్లూరు లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం శావల్యాపురంలో మంచినీటి చెరువును ఎన్నెస్పీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ తాగునీటి అవసరాల నిమిత్తం సాగర్ జలాలు విడుదల చేయగా మండలంలోని గంటావారిపాలెం గ్రామ సమీపాన అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలో 8 మంచినీటి చెరువులను పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్నెస్పీ అధికారులు సమన్వయంతో సాగర్ జలాలతో నింపామన్నారు. అనంతరం శావల్యాపురం మంచినీటి చెరువును సందర్శించి తాగునీటి సామర్థ్యం పరిశీలించారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలి



దివ్యాంగురాలుతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: దేశంలో ఆంధ్రప్రదేశ్‌లోని పేద ప్రజలకు అగ్రస్థానం కల్పిస్తూ ప్రతి ఒక్క పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చేస్తూ అన్ని స్థానాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పథకాలను చేపట్టి ఇప్పటికే రూ. 2.10 లక్షల కోట్ల రూపాయలను నేరుగా పేద కుటుంబాల ఖాతాల్లో వేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 5వ వార్డులో కౌన్సిలర్ కలివెల జ్యోతి, కిషోర్, మాజీ కౌన్సిలర్, జిల్లా ఎస్‌సి విభాగ నాయకుడు కొండూరు లెనిన్ బాబు, మాజీ కౌన్సిలర్ బచ్చు సుబ్బారావు, ఉదయం 8గం''ల నుంచి 11గం''ల కార్యక్రమంలో మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా 211 గృహాలను సందర్శించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని పిడబ్లూడి కాలని, బండ్ల బజారు వార్డును సందర్శించి గృహాలకు వెళ్లి ప్రతి ఒక్కరి సమస్యను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రాధాన్యతనిస్తామన్నారు. ఎక్కువగా ప్రజలు మంచినీటి సమస్య, ఇళ్ల స్థలాలు, కరెంట్ పోల్స్ సమస్యలను పీఆర్కే దృష్టికి తీసుకురాగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచనలు చేశారు. ప్రజల సమస్యలే పరిష్కార దిశగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, మాజీ చైర్మన్‌లు బోయ రఘురామిరెడ్డి, జలీల్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పోలూరి నరసింహారావు, మాచర్ల చిన ఏసోబు, రాష్ట్ర బ్యూటీషియన్, గ్రీనరీ డైరెక్టర్ ఉప్పలపాటి జాని, లెదర్ పార్కు రాష్ట్ర డైరెక్టర్ బూదాల మరియమ్మ, యాదవ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, ఆయా వార్డు కౌన్సిలర్లు షేక్ మస్తాన్, సుభాని, నాగుల్‌మీరా, కరిముల్లా, పోలా శ్రీను, చంద్ర కుమార్, తేరాల సిద్దయ్య, మందా సంతోష్, ఎం శ్రీనివాస్, బి నరసింహారావు, కో ఆప్షన్ మెంబర్ యాసిన్, అనంతరావమ్మ, అల్లి జీవన్‌లు పీఆర్కేను ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీకి చెందిన నాయకులు అల్లావుద్దిన్, షేక్ సులేమాన్ పాషా, కణితి మస్తాన్, నాగూర్, మస్తాన్ వలి, సీలింగ్ బాషా, నక్షత్రపు శేఖర్, కందుకూరి రత్నరాజు, శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ రమణబాబు, ఎఈ సామేల్, న్యాయవాది రాంబాబు, కెనాల్ ఎఈ, ఆ వార్డుకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం మన ఆర్‌బీకేలు

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి



రైతులనుద్దేశించి ప్రసంగిస్తున్న చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి

దుర్గి: రైతుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అడిగొప్పల రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి స్థానిక రైతులతో సమావేశం నిర్వహించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి బృహత్తర కార్యక్రమం ఆర్‌బికెలన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలైన ఇథియోఫియా, ఆస్ట్రేలియాలు వంటి దేశాల శాస్త్రవేత్తలు, రైతులు ఆర్‌బికెలను సందర్శించి మెచ్చుకొనడం హర్షించదగిన విషయమన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో మొత్తం 428 ఆర్‌బికెలలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులతో పాటు, సబ్సిడీ పై ఢైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలను అందుబాటులో ఉన్నాయన్నారు. స్థానిక రైతులు జింకు సల్ఫేట్ ను అందుబాటులో ఉంచాలని ఆయనను కోరారు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సూచన మేరకు ఆర్‌బికెలను సందర్శిస్తూ రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో రైతుల సంక్షేమానికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నలబోతు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ చల్లా శ్రీనివాసరావు, ఎంపీటీసి షేక్ హుస్సేన్, వివిఎ సాంబ శివ నాయక్, సచివాలయ కన్వీనర్ రాయల మధు, సయ్యద్ నాగులమీరా, నూకల పుల్లారావు, మల్లెతోట జాని, నలబోతు సుందరయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

నో డిమాండ్ తప్పనిసరిగా తీసుకోవాలి

డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్



మాట్లాడుతున్న డ్వామా పీడీ

గురజాల : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసిన కార్మికులకు సంబందించి నో డిమాండ్ తప్పనిసరిగా తీసుకోవాలని డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు 2022-2023 ఆర్థిక సంవత్సరానికి గాను సోషల్ ఆడిట్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 14 గ్రామాల్లో మొత్తం 438 పనులు జరిగినట్లు వాటికి గాను రూ.6,28,00,206 లు నిధులు వాడడం జరిగిందన్నారు. ఆడిట్‌లో అక్కడక్కడ కొట్టివేతలు ఉన్నట్లు డీఆర్పీలు గమనించారు. నో డిమాండ్ తప్పనిసరిగా తీసుకోవాలని లేకపోతే వచ్చే ఏడాది నుంచి రూ.2వేలు పెనాల్టి వేయడం జరుగుతుందన్నారు. జాబ్ కార్డులు అప్‌లోడ్ చేయాలని వారం రోజుల్లోపు అప్‌లోడ్ చేయాలన్నారు. మరియు అక్కడక్కడ వేలిముద్రలు వేయకుండా పేమెంట్ చేసినట్లు తెలిపారు. ఒక గ్రామంలో మస్టర్‌లు, వేలి ముద్రలు, సంతకములు లేకుండా పేమెంట్ చేసినట్లు గుర్తించారు.

ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎవరూ ఆలసత్వం వహించరాదన్నారు. విధుల్లో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కొట్టివేతలు ఉంటే ఈ సారి క్షమించేది లేదని ఎఫ్ఏలతో రికవరీ చేయించడం జరుగుతుందన్నారు. గతంతో పోల్చితే ఈ ఏడాది మెరుగ్గా పనిచేశారన్నారు. అక్కడక్కడ చిన్న చిన్న పొరపాట్లు వున్నాయని వాటిని వారంరోజుల్లోపు సరిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీడీ సురేంద్ర, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మబుజ్జి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వరు (కేవీ), వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, కో ఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ ఆహ్మద్, మాజీ ఎంపీపీ వీరంరెడ్డి అమరారెడ్డి, ఎంపీడీఓ ఆర్ ఫణికుమార్ నాయక్, డీఆర్పీలు జె మార్కు, కె ప్రభాకర్, బి రవి కిరణ్, జి మోహన్, పి కోటయ్య, పి బాబులు గ్రామాల్లో పరిశీలనకు వచ్చిన అంశాలను చదివి వినిపించారు.

ముగ్గురు చిన్నారుల మృతికి టీడీపీ కారణం కాదా...?

- టీడీపీ హాయంలో జరిగిన అవినీతిపై చర్చకు మేము సిద్ధం
- పిడుగురాళ్ల ఎంపీపీ అల్లు సత్యావతి పిచ్చిరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల నాయకులు

పిడుగురాళ్ల: తుమ్మలచెరువు గ్రామంలో ముగ్గురు చిన్నారుల మృతికి టీడీపీనే కారణమని పిడుగురాళ్ల ఎంపీపీ అల్లు సత్యావతి పిచ్చిరెడ్డి అన్నారు. పంట్టణంలోని వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల ఎంపీపీ అల్లు సత్యావతి పిచ్చిరెడ్డి మాట్లాడుతూ తుమ్మలచెరువు గ్రామంలో అసలు క్వారీనే లేదని అది కూడా తెలుసుకోని స్థితిలో యరపతినేని శ్రీనివాసరావు ఉన్నాడని అన్నారు. తెలుగు దేశం హయంలో నీరు చెట్టు పథకం ద్వారా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టడం ద్వారా గుంతలు ఏర్పడి ఆ గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో ముగ్గురు చిన్నారులు పులి సంతోష్‌కుమార్, తెంపల్లి మహేష్, షేక్ నాగుర్ హుస్సేన్‌లు మరణించారని తెలిపారు. ఇక్కడ చనిపోయిన వారిలో టీడీపీ మాజీ సర్పంచ్ కుమారుడు కూడా ఉన్నాడని తెలియజేశారు, టీడీపీ నాయకులు చేసిన పాపాలను వైఎస్సార్‌సీపీ నాయకులపై రుద్దడం సరికాదని ఈ సందర్భంగా ఆగ్రహించారు. తుమ్మలచెరువు గ్రామం వచ్చి అడిగితే టీడీపీ నాయకులే గుంతలు తీసిన విషయం చెబుతారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చిన్న పిల్లలు మృతి చెందిన సంఘటన తెలుసుకుని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారన్నారు. అలాగే ఎమ్మెల్సీ జంగా కృష్ణ కృష్ణమూర్తి కూడా హాజరై మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారన్నారు. చనిపోయిన పిల్లలు మీ టీడీపీ పార్టీకి చెందిన వారు అయినప్పటికి పార్టీలు చూడకుండా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పరామర్శించి బాధ్యత్యగా వ్యహరించారన్నారు. 2017 జనవరి 25న నీరు చెట్టు పనులు చేపట్టి 956/ఎన్‌సీ ఎం బుక్ ద్వారా రూ. 4.35 లక్షలు, 2017 మే 16 పనులు చేపట్టి 1548/ఎన్‌సీ ఎం బుక్ ద్వారా రూ. 1.88 లక్షలు టీడీపీ నాయకులు చేగేండి సాంబశివరావు నిధులు డ్రా చేసిన సంగతి మీకు తెలియదా యరపతినేని అని సూటిగా ప్రశ్నించారు. అదేవిధంగా టీడీపీ హయంలో 2016 తీసిన పంట గుంతలో పడి రొడ్డా శ్రీకాంత్ చనిపోలేదా అని గుర్తుచేశారు. మాజీ ఎంపీటీసీ భర్త జి. కృష్ణ, కొమ్మా రాము చెరువులో అక్రమ మట్టి తరలిస్తుండగా ట్రాక్టర్ తిరగబడి ట్రాక్టర్ డ్రైవర్ చనిపోవటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. యువగళంతో వచ్చే లోకేష్ అయినా సరే, మేము సాక్ష్యాధారాలతో సహా బొడ్డురాయి సెంటర్‌కు చర్చకు వస్తామని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. లేని పక్షంలో యరపతినేని బహిరంగ క్షేమాపణ చెప్పాలని అన్నారు. యరపతినేని అజ్ఞానంతో కాకుండా విజ్ఞానంతో మాట్లాడడం నేర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో తుమ్మలచెరువు సర్పంచ్ బైరపోగు కుమారి , ఏలయ్య, ఉప సర్పంచ్ రాగిడి రాజారావు, ఎంపీటీసీ షేక్ హస్సాన్, మాజీ సర్పంచ్ ముత్యం ఉమామహేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కత్తెరపు రంగారెడ్డి, ప్రింటింగ్ సైదా, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

రెంటచింతల ఎస్ఐగా రాజీవ్ కుమార్



రెంటచింతల: రెంటచింతల ఎస్ఐగా జె.సామెల్ రాజీవ్ కుమార్ శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. వీఆర్‌లో ఉన్న ఎస్ఐ సామెల్ రాజీవ్ కుమార్‌ను రెంటచింతల ఎస్ఐగా బదిలీ చేస్తూ పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సామెల్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజల శాంతి భద్రతలే తనకు ముఖ్యమన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల ప్రజల సహకారంతో సమస్యలపై వచ్చిన వారికి న్యాయం చేస్తానన్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సయ్యద్ సమీర్ భాషను డిఎస్‌బి (జిల్లా స్పెషల్ బ్రాంచ్)కి బదిలీ చేశారు. షమీర్‌భాష 2022 మార్చి 5వ నుంచి 2023 ఆగస్టు 5 వరకు రెంటచింతల ఎస్ఐ పని చేసి జిల్లా ఉన్నతాధికారుల నుంచే కాకుండా మండల ప్రజల నుంచి మన్ననలు పొందారు.

ర్యాగింగ్ చేసి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

జడ్జి ఎస్ శారద



మాచర్ల: తోటి విద్యార్థులను ర్యాగింగ్ చేయటమనేది సంస్కారం కాదని, ప్రతి ఒక్కరినీ స్నేహితులుగా వ్యవహరించి స్నేహపూరితంగా వ్యవహరించాలని, ర్యాగింగ్ చేస్తే చట్టాల వల్ల తీవ్ర ఇబ్బంది పడే పరిస్థితి వస్తోందని మాచర్ల కోర్టు మండల కమిటీ చైర్మన్ జడ్జి ఎస్ శారద అన్నారు. శనివారం పత్తిఫ్యాక్టరీలోని చక్రధర్ డిగ్రీ, పిజీ కళాశాలలో ప్రిన్సిపల్ కుర్రి సాయి మార్కొండారెడ్డి ఆధ్వర్యంలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల మండల కమిటీ చైర్మన్ జడ్జి ఎస్ శారద మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి తమ భవిష్యత్తు నిర్దేశించుకోవాలన్నారు. అలా కాకుండా ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా తీవ్ర ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, ఎజిపి జి వెంకటేశ్వర్లు(జివి), సీనియర్ న్యాయవాది గట్లా సత్యనారాయణరెడ్డి, ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కంప్యూటర్లు బహూకరణ

దాచేపల్లి : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌కు శనివారం కంప్యూటర్లను బహూకరించారు. ఈ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన మోదుగ లక్ష్మారెడ్డి కుమారుడు మధు విద్యార్థుల కోసం 8 కంప్యూటర్లను ఉచితంగా అందించారు. హైస్కూల్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మధు చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వెంకటరత్నం, ప్రసాద్, బాస్కర్‌రావు, జానీ, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చైర్మన్ తనిఖీ

రొంపిచర్ల: మండలంలో సంతగుడిపాడు గ్రామంలో గల శాఖా గ్రంథాలయాన్ని శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను, పుస్తకాలను పరిశీలించారు. సిబ్బంది పనితీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. సిబ్బంది సమయపాలన పాటించి, పాఠకులకు, గ్రామస్తులకు, విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్నారు. తీరిక సమయాల్లో గ్రామస్తులు గ్రంథాలయాల వద్దకు వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీ లక్ష్మీ, గ్రంథాలయాధికారి కె.వెంకట్రావు పాల్గొన్నారు.

ఈపూరులో...

ఈపూరు: మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో గల శాఖ గ్రంథాలయాన్ని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీలక్ష్మీలు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలు, రికార్డులను పరిశీలించి గ్రంథాలయ అధికారి జి. శ్రీనివాసరావుకు తగిన సూచనలు చేశారు.

అవినీతికి తావులేని జగనన్న పాలన

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముత్యాలంపాడులో రూ.10.27కోట్ల అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టామని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముత్యాలంపాడులో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాసు శనివారం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా అందిన పథకాల గురించి అడిగి తెలుసుకుని కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ...శాశ్వత ప్రతిపాదికన ఈ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను రూ. 2 కోట్లతో అభివృద్ధి చేశామని, రూ 1.20 కోట్లతో డ్రైనేజీలు పనులు చేశామని, ఇప్పటికే రూ 1.30 కోట్లతో సిమెంట్ రోడ్లు పూర్తి చేసి మరో రూ.1.20 కోట్లను సిమెంట్ రోడ్ల కోసం నిధులు కేటాయించామని ఆయన వెల్లడించారు. రూ.20 లక్షలతో చర్చిలను అభివృద్ధి చేశామని, మరో రూ.10లక్షలు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేశామని ఆయన తెలిపారు. రూ.40 లక్షలతో మరో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యనించారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో మొట్ట మొదటి తాగునీరు పథకాన్ని ముత్యాలంపాడులో ఆనాడు సీఎం కాసు బ్రహ్మనందరెడ్డి ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీటిని అందించేందుకు రూ.1.30కోట్ల నిధులు మంజూరు చేయించామని, అక్టోబర్ నాటికి ఈ పనులు ప్రారంభమౌతాయన్నారు. ఎక్కడ కూడా అవినీతికి తావులేకుండా నీతివంతమైన పాలనా అందిస్తున్నామని, ప్రజలకు లంచాలు లేని పరిపాలనా సీఎం జగన్ నాయకత్వంలో ప్రజలకు అందిస్తున్నామని ఎమ్మెల్యే కాసు చెప్పారు. ప్రజా సంక్షేమంతో పాటుగా అభివృద్ధి కూడా తమకు ముఖ్యమేనని, అభివృద్ధి కోసం నిధులు భారీగా తీసుకువస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల కృష్ణకుమారి, ఎంపీపీ కటకం జయశ్రీ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొట్టిముక్కల పెదహనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, సర్పంచ్ నెమలికంటి వెంకటచారి, ఎంపీటీసీ పాస వెంకటనాగయ్య, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మునగా నిమ్మయ్య, గ్రామ కన్వీనర్ మేడా తిరుపతిరెడ్డి, నాయకులు గొట్టిముక్కల మట్టారెడ్డి, గొట్టిముక్కల వెంకటరెడ్డి, యరవెద గురవారెడ్డి, సైదారెడ్డి, నరసింహారెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, బాసిపాగు రాంబాబు, సునీల్ పాల్గొన్నారు.

రెండు కుటుంబాల మధ్య తగాదాను పార్టీకి పూయడం సిగ్గుచేటు



మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో క్షతగాత్రురాలు నంబూరు లక్ష్మమ్మను పరామర్శిస్తున్న పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి

వెల్దుర్తి: మండలంలోని బోదిలవీడు గ్రామంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు మహిళల మధ్య జరిగిన ఘర్షణకు రాజకీయ రంగు పులమడం సిగ్గుచేటని మూడు జిల్లాల జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బోదిలవీడులో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణను అదునుగా చేసుకుని లబ్ధి కోసం వెంపర్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. క్షతగాత్రురాలు నంబూరు లక్ష్మమ్మను పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పరామర్శించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో రెచ్చగొట్టి ఘర్షణలకు పాల్పడడం సరైన పద్ధతి కాదన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిన్న చిన్న ఘర్షణలను ఆసరాగా చేసుకుని తన ఉనికిని కాపాడుకునేందుకు పెయిడ్ ఆర్టిస్టు, టీడీపీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మరెడ్డి పాకులాడుతున్నారన్నారు. పశువుల పాక వద్ద మొదలైన ఘర్షణను సాకుగా చూపుతూ ఇలాంటి కార్యక్రమాలు మంచి పద్ధతి కాదన్నారు. మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, మున్సిపల్ మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు జూలకంటి వీరారెడ్డి, మోర్తాల ఉమామహేశ్వరరెడ్డి, ఉడుముల లింగారెడ్డి పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి పరాశక్తి చేయూత



విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న పరాశక్తి ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ రాజు

రెంటచింతల: పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తు విద్యార్థుల విద్యాభివృద్ధికి పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఎల్లప్పుడు చేయూత నందిస్తోందని పరాశక్తి ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ ఎం.రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మల్లవరం, జెట్టిపాలెం, పశర్లపాడు, గోలి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 850 మంది విద్యార్థులకు రూ. 2.20 లక్షల విలువైన నోట్ పుస్తకాలు, పలకులు, పెన్‌లు, పెన్సిళ్లు, ఆట వస్తువులను ఆయన ఫ్యాక్టరీ జీఎంలు రామకృష్ణారెడ్డి, జి. చంద్రశేఖర్, డీజీఎం ఎ.వెంకటరావులతో కలిసి పంపిణీచేసి మాట్లాడారు. విద్యద్వారానే విజ్ఞానం పెరుగుతుందని దీంతో కుటుంబాలతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వడితే సోమ్లీబాయి, మున్నా చంద్రశేఖర్, దావులూరి ఉదయకుమారి రమేష్, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, హెచ్ఎంలు, ఎస్ఎంసి చైర్మన్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

గురజాల : కొత్తపల్లి ఐజయ్య మాస్టర్ 90వ పుట్టినరోజు సందర్భంగా కుమారుడు కొత్తపల్లి జ్ఞాన సాగర్ జిబిసీ కాలనీలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు పేదరికం అడ్డుకాకుడదనే ఆలోచనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బంకా జయనాస్ కుమార్, చిట్టిమాల ప్రసాద్‌రావు, డేవిడ్‌రాజు, వినుకొండ నవీన్, వీరాస్వామి, అఖిల్ ఉపాధ్యాయులు బత్తుల పూర్ణచంద్రరావు, దాసరి కాంతరావు, కర్పూరపు జాన్సీ, తదితరులున్నారు.

కేంద్రం విధానాలపై ఆగస్టు 9న మహాధర్నా



ప్రచార జాతలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

పిడుగురాళ్ల: మోదీని గదెద్దించడి... దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఆగస్టు 9 తేదీ క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో జరిగేటటువంటి విజయవాడలో జరిగే మహాధర్నాలో కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపు నిచ్చారు. సీఐటీయూ, ఎంఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రచార జాత పల్నాడు జిల్లాలో పర్యటిస్తు శనివారం పిడుగురాళ్ల పట్టణానికి వచ్చిన సందర్భంగా మార్కెట్ యార్డు కార్మికుల ప్రచారజాత కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ వచ్చిన తర్వాత కార్మికులు బ్రిటిష్ కాలం నుంచి పోరాడే సాధించుకున్న 44 పట్టాలను ఈ రోజున రద్దు చేసి కేవలం నాలుగు వేతన కోడ్‌లు మార్చడం అంటే కార్పొరేటర్లకు దోచిపెడడానికే ఈ ప్రభుత్వం తలుపులు తెరిచిందన్నారు. కార్మికులు కనీసం వేతనం రూ. 26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పోరాడుతుంటే మోదీ మాత్రం ఉన్న ఉద్యోలకు ఎసరు పెడుతున్నాడని విమర్శించారు. రాబోయే కాలంలో కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే మోదీ ప్రభుత్వం వెంటనే గదెద్దించాలని, దీని కోసం మరో క్విట్‌ఇండియా ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉందని కార్మిక సోదరులకు ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె. హనుమంత్, సీఐటీయూ మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, యార్డ్ ముఠా వర్కర్స్ సంపత్ వెంకట కృష్ణ, తుమ్మ వెంకయ్య, నాగేశ్వరరావు, మోహన్‌రావు, కరిముల్లా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.